


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

సోమవారం 20 అక్టోబర్ 2025 3 పేజీలు



# వెలుగులు తెచ్చే పండుగ "దీపావళి"..

## - చెడుపై మంచి విజయానికి సూచికగా..

## - లక్ష్మీ పూజలు.. కేదారేశ్వర వ్రతాలు..



సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి,

అందరి జీవితాల్లో చీకట్లను పారద్రోలి కోటి కాంతులను నింపే దీపావళికి ఎంతో ప్రత్యేకత ఉంది.. వెలుగులు తెచ్చే పండుగగా.. చెడుపై మంచి సాధించిన విజయానికి సూచికగా.. ఈ పండుగను ప్రజలంతా ఎంతో వేడుకగా జరుపుకుంటారు.. తెలుగు పండుగల్లో ఒక రాక్షసుడి మరణాన్ని ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవడం నరక చతుర్దశి విశిష్టత..ప్రతి ఇంటిలో దీపాలతో అలంకరించి లక్ష్మీదేవిని పూజించి ఇంటిల్లిపాది సంతోషంగా చేసుకునే పండుగ.. దీపాల కాంతుల మధ్య చిన్నారుల కేరింతలు.. పెద్ద వారి పూజలు.. టపాసుల మోతతో అమావాస్య చీకట్లను చీల్చుకుంటూ ప్రతి ఒక్కరి ఇంట్లో వెలుగులు నింపేదేది దీపావళి ఎంతో విశిష్టత ఉంది..

## - ఈసారి రెండు రోజుల అమావాస్య..!

నిశిధి నిశ్శబ్దాన్ని బాణాసంచ మోతతో చెల్లా చెదురు చేసే సంబరాల కేలి.. ధనలక్ష్మి.. ధైర్యలక్ష్మిని ప్రత్యేకంగా కొలిచే ఈ పండుగను ఈ ఏడాది జరుపుకోనున్నారు. అయితే ఈసారి అమావాస్య సోమవారం, మంగళవారం రెండు రోజులు ఉండడంతో ప్రజలు తర్జన భర్జన పడుతున్నారు. రెండు రోజులు పండుగ వేడుకలు జరుపుకోనున్నారు. మరి ఎందుకు ఆలస్యం దీపాలు వెలిగించి.. సంబరాలు చేసుకుందాం.. పదండి.

























# పద్య గేయాలతో ఆలోచింప చేసిన మేఘవిచ్ఛేదనం

**- గజల్ కవి సూరారం శంకర్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి లో మేఘ విచ్ఛేదినం పుస్తకావిష్కరణ పుస్తకాన్ని ఆదివారం రోజున ఆవిష్కరించిన సూరా రం శంకర్ ఆవిష్కరణ చేశారు.తెరవే జిల్లా ఉపాధ్యక్షులు కవి రచయిత ఎన్ని శెట్టి గంగా ప్రసాద్ రచించిన మేఘవిచ్ఛేదనం పుస్తకంలో కామారెడ్డి లోని జలవిలయ వేదనను వర్ణించారని ఎన్నో సూచనలు ఉన్నాయని పుస్తక ఆవిష్కర్త సూరారం శంకర్ అన్నారు. కామారెడ్డి లో ఆదివా రం తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం భవనంలో ఎనిశెట్టి గంగా ప్రసాద్ రాసిన మేఘ విచ్ఛేదనం పుస్తక



ఆవిష్కరణ సూరారం శంకర్ చేశారు.ఈ సందర్భ ంగా ఆవిష్కర్త మాట్లాడుతూ మేఘవిచ్ఛేదనం పుస్తకం లో ఆలోచనత్మకమైన అంశాలు ఉన్నా యని అన్నారు సభకు అధ్యక్షత వహించిన తెరవే జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ మాట్లాడుతూ సాహిత్యం సమాజాన్ని ఆలోచింపజేయాలని మార్గదర్శకంగా నిలవాలని సమాజానికి ఆపద వచ్చినప్పుడు తోడుగా నిలవాలని అన్నారు.పుస్తక కర్త ఎనిశెట్టి గంగా ప్రసాద్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరెన్నో మంచి రచనలు చేస్తానని అన్నారు ఈ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పుస్తక కర్త ఇనిశెట్టి గంగా ప్రసాద్ ను సన్మానిం చారు.ఈ కార్యక్రమంలో మోహన్ రాజ్ మంద పీతాంబర్ శ్యామ్ కుమార్ మౌర్య కాశ నరసయ్య తిరుపతి రావు సంఘ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటి కందుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో పలువురు చేరిక

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని ముంబాజిపేట్ గ్రామానికి చెందిన పలు పార్టీల కార్యకర్తలు తెలుగు దేశం పార్టీలో చేరినట్లు లింగంపేట్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భీమ్రావు తెలిపారు. ఆదివారం గ్రామానికి చెందిన కాశీరాం, గోపాల్,సాయిలు, గంగారం, నారాయణ, సాయిలు,చిన్న సాయిలు,జీ సాయిలు,బి నారాయ ణ,బోయిని శ్రీను,తెలుగుదేశం పార్టీలో చేరడంతో వారికి మండల అధ్యక్షుడు భీమ్రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీతోటే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు తారక రామారావు పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే ముఖ్యమంత్రి అయి ఉమ్మడి రాష్ట్రంలో మండలాలు, మండలానికి ఒక బస్టాండ్ నిర్మాణం చేసి,పటేల్ పట్వారి వ్యవస్థాను తీసేవేయించి ఉమ్మడి రాష్ట్రాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లింది తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి తారక రామారావు అని పేర్కొన్నారు.ఆ తర్వాత ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన రోడ్లు,నీరు మీరు పథకంతో చెరువులు, కుంటలు,నిర్మాణం చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదన్నారు.ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సేవకే ఆదర్శంగా రక్తదాతల సేవా సమితి

**- గర్భిణీకి రక్తదానం చేసిన నవీన్ రెడ్డి**
**- జిల్లా రక్తదాతల సేవాసమితి నిర్వాహకులు**
**- బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్**

**సూర్య కామారెడ్డి టౌన్**




రక్తం పొలంలో పండేది కాదు రక్తం తయారు చేసేది కాదు రక్తం మానవ త్వంతో మరొక మనిషికి రక్తం పంచ డమే రక్తదానం కామారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న లినమితలి అనే గర్భిణీకి అత్యవ సరంగా ఆపరేషన్ నిమిత్తమై ఏ నెగటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులను సంప్రదించడంతో ఒక్క ఫోన్ చేయగానే స్పందించిన రాజంపేట మండల కేంద్రానికి చెందిన నవీన్ రెడ్డి గారి సహకారంతో వారికీ కావాల్సిన ఏ నెగెటివ్‌లి రక్తం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సేవా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ ఎవరికైనా రక్తం అవసరం ఉంది అనీ మెసేజ్ గాని ఫోన్ గాని రాగానే 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు రక్తదానంకు ముందుండాలని కోరారు. రక్తదాతకు జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్ ముదాం శ్రీధర్ పటేల్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఎవరికైనా ఎప్పుడైనా రక్తం అవసరం ఉంటే "9848687025,9666620006" నంబర్ లను సంప్రదించగలరు అని తెలుపడం జరిగింది.ఈ కార్యక్ర మంలో కిషోర్,రాజిరెడ్డి మరియు బ్లడ్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా

**- బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర ప్రతినిధి**

**సూర్య- బిక్కనూర్**



బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని,బిఆర్ఎస్ రాష్ట్ర యూత్ ప్రతినిధి గంప శశాంక్ చెప్పారు. ఆదివారం మండలంలోని బస్వాపూర్ గ్రామంలో పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన రాజయ్య, సుంకరి శామవ్వ, వంక స్వామి, భాస్కర్ గౌడ్, రాజమణి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రతి కుటుంబానికి తక్షణ సహాయం కింద ఐదువేల రూపాయల చొప్పున అందజేశాడు. అనంతరం ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొందిన గ్రామానికి చెందిన విట్టల్, రవికుమార్ లను పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితు లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా పార్టీ అండగా ఉంటుందని, ఎవరు అధైర్య పడవద్దని, ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని వివరించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు గ్రామంలో పర్యటించి ప్రతి ఒక్కరి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు బుర్రి రంజిత్ వర్మ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుర్రి గోపాల్, గ్రామ పార్టీ అధ్యక్షుడు అమరావతి సిద్ధిరామిరెడ్డి, మాజీ అధ్యక్షుడు చింతనూరు స్వామి, గ్రామ మాజీ ఉపసర్పంచ్ బిక్షపతి, యూత్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పరామర్శించి ఆర్థిక సాయం అందించిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**సూర్య కామారెడ్డి టౌన్‌జీ**

కామారెడ్డి మండలంలోని ఇస్రోజివాడి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి సందర్శించి పరామర్శించారు. ఇస్రోజీ వాడి గ్రామానికి చెందిన మచ్చ భూమయ్య, కడారి రోడయ్య, దుబ్బాక ఎల్లయ్య, అనారోగ్య ంతో చనిపోగా, అలాగే, వికలాంగుడిగా ఎన్నో రోజుల నుంచి బాధపడు తున్న షేక్.షరీఫుద్దీన్ ఆ విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట తాజా మాజీ కౌన్సిలర్ పంపరి శ్రీనివాస్,జూలూరి సుధాకర్,పిడుగు సాయిబాబా, చాట్ల వంశీ, శంకర్ రావు, మామిళ్ళ రమేష్,నిమ్మ విజయ్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు గౌరు నవీన్ కుమార్,మధని శంకర్, చిన్న మల్లేష్, చెత్కూరి చిన్న సాయిలు, మచ్చ లింగం గంగరాజు చెట్కూరి నర్సింలు పర్శరములు. దుబ్బాక నడిపి రాజు, దుబ్బాక దత్తు షేక్ అజీజ్, కొప్పుల స్వామి, చేట్కూరి ప్రణీత్, చెట్కూరి జిమ్ మహిపాల్, పాల్గొన్నారు.

## కిటకిట లాడిన టపాసుల మార్కెట్

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలో చర్చ్ కాంపౌ ండ్ లో ఎగ్జిబిషన్ వెన కాల టపాకా యల దుకాణాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టువంటి స్థలంలో సుమారు 50 షాపులు ప్రభుత్వ నిబంధన లకు అనుగుణంగా మున్సి పల్ ఫార్మేషన్తో ఏర్పాటు చేసుకు న్నారు, ఆదివారం టపాసులు కొనడానికి పెద్ద సంఖ్యలో ప్రజలు రావడంతో మార్కెట్ రద్దీగా మారింది.

## ఘనంగా బధ్య నాయక్ జన్మదిన వేడుకలు

**సూర్య బాన్సువాడ రూరల్**



ఆల్ ఇండియా బంజారా శక్తి పీఠ్ ప్రధానకార్యదర్శి, వెంకటాపూర్ ఆలయ కమిటీ చైర్మన్,గిరిజన సమాజ ప్రముఖ నాయకులు బధ్య నాయక్ జన్మదిన వేడుక లు ఆదివారం బాన్సువాడ పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా బాన్సు వాడ లోని ఆయన స్వగృహంలో ఆయనకు అభినం దనలు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. కుటు ంబ సభ్యుల సమక్షంలో, కేక్ కట్ చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలునిర్వహించారు.అనంతరం స్థానిక గిరిజన నాయకులు,ప్రజా ప్రతి నిధులు,యువత, సేవాసంస్థల ప్రతి నిధులు ఆయనను కలుసుకుని పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపా రు.ఈ సందర్భంగా బధ్య నాయక్ మాట్లాడుతూ సమాజ సేవే నా ప్రాణధర్మం.గిరిజనుల అభివృద్ధి, పేద ప్రజల ఉన్నతి,విద్యా విస్తరణ, ఆల యాల అభ్యుద యం కోసం నా కృషి కొన సాగుతుంది అని తెలిపారు. జన్మదిన వేడుకల సందర్భంగా పెద్ద ఎత్తున అన్న దాన కార్యక్రమం నిర్వ హించారు. ప్రజలు,సేవా సంస్థలు ఆయన సేవా కార్యక్రమాలను ప్రశం సిస్తూ ఆశీర్వదించారు.

## అభయాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలోని గౌరీనాథ్ పంతులు ఇంటి సమీపంలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణ పనులు ప్రారం భమయ్యాయి. ఆదివారం ఉదయం భక్తి వాతావరణంలో భూమిపూజ కార్యక్ర మం నిర్వహించారు. గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు, భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పునర్నిర్మాణం ద్వారా గ్రామానికి ఆధ్యాత్మిక వాతావరణం మరింత పెరుగుతుందని, భక్తులు సహకరించాలని గౌరీనాథ్ శర్మ. కమ్మరి నాగరాజ్ కమ్మరి శ్రీనివాస్.బంధం ప్రవీణ్. కుమార్ కాసం శ్రీరామ్.నాయిని శ్రీని వాస్. జూకంటి రాజిరెడ్డి. మహేశ్వర నరసింహులు. భూషణం చారి .నరేష్ చారి. పొన్నభూషణం. పాల్గొన్నారు

## రైఫిల్ షూటింగ్లో జంగంపల్లి విద్యార్థినికి గోల్డ్ మెడల్

**సూర్య- బిక్కనూర్**



రైఫిల్ షూటింగ్ కమ్ సెలక్షన్ అండర్ 17 విభాగంలో మండలంలోని జంగ ంపల్లి గ్రామానికి చెందిన పేరం అక్షిత ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కన్వీనర్ విజయ్ శేఖర్ విద్యార్థినికి గోల్డ్ మెడల్ ప్రధానం చేశారు. కాగా విద్యాశాఖ ఆధ్వర్యంలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఇంటర్ స్కూల్ డిస్ట్రిక్ట్ లెవెల్ రైఫిల్ షూటింగ్ పోటీలు నాంపల్లి లోని మదీనా పబ్లిక్ స్కూల్ లో ఈ నెల 16 నుచి 18 వరకు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ లు హుస్సేన్, సాహశ్రీ, నిరంజన్ రెడ్డి,జీవన జ్యోతి లు పాల్గొన్నారు.

## ఇస్రో సందర్శనకు ఎంపికైన విద్యార్థిని

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని వడ్ల లక్ష్మీ ప్రసన్న భారతీయ అంతరిక్ష పరిశోధన కేంద్రాన్ని సందర్శించేందుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రసూన దేవి చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా సైన్స్ అధికారి సిద్ధరామ్ రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన ఇస్రో సైన్స్ క్విజ్ పోటీలలో పాల్గొని ఇస్రోకు ఎంపికైందన్నారు.పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుల మార్గదర్శక త్వంలో విద్యార్థిని ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఆమె వెల్లడించారు. ఈ సందర్భంగా ఇస్రోకు ఎంపికైన విద్యార్థిని లక్ష్మీ ప్రసన్నను పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు

# పేకాట ఆడితే కఠిన చర్యలు తప్పవు

## -81 మందిపై కేసులు నమోదు- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర వెల్లడి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో జూదం (పేకాట) ఆడుతున్న వారిపై శనివారం నుండి ఇప్పటి వరకు పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పలువురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి నగదు, మొబైల్ ఫోన్లు, మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకుందామని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. కామారెడ్డి జిల్లాలో పేకాట ఆడిన వారిపై కామారెడ్డి జిల్లాలోసంబంధిత పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్పి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర మాట్లాడుతూ.. గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్లల్లో, బహిరంగ ప్రదేశంలో జూదం (పేకాట) మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712686133 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు, 100 డైల్ లకు సమాచారం అందించాలని సూచించారు.



సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. దీపావళి పండుగ తమ కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని పేకాట జోలికి వెళ్లకుండా తమ కుటుంబాలను రోడ్డున పడేయకుండా జాగ్రత్తగా తమ కుటుంబాలతో ఆనందంగా దీపాలు జరుపుకోవాలని సూచించారు.

## ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ని ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రావాలని ఆహ్వానం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా బిక్కనూర్ సిద్ద రామేశ్వర ఆలయ కమిటీ నూతన కార్యవర్గం ప్ర మాణ స్వీకార కార్యక్రమానికి హాజరుకావాలని నూతన కమిటీ పాలకవర్గ సభ్యులు ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, జైరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ షెట్కర్, హైకోర్టు ప్రముఖ న్యాయవాది రాంరెడ్డి లకు ఆహ్వాన పత్రికలను అందజేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ లింబాద్రి, మైపాల్ రెడ్డి, లు తెలిపారు. ఈనెల 22న నిర్వహించారు ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని హాజరుకావాలని కోరినట్లు వారు తెలిపారు.



## రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడలు ప్రారంభం

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి**




కామారెడ్డి సరస్వతి శిశు మందిర్ క్రీడా ప్రాంగణం లో రాష్ట్రస్థాయి ఇన్విటేషన్ (సి హెచ్ శ్రీనివాస్ స్మారక)కబడ్డీ క్రీడలు ఆదివారం రాత్రి అట్టహాసంగా ప్రారంభిం చారు , కార్యక్రమ నిర్వహణ సి హెచ్ రాజు (రాష్ట్ర కబడ్డీ సెక్రటరీ)చేశారు, సోమవారం సాయంత్రం ముగింపు కార్యక్రమం ఉంటుంద అని రాజు తెలిపారు, ప్రథమ స్థానం 20,000, ద్వితీయ స్థానం 10,000, తృతీయ స్థానం 5,000 రూపాయలు నగదు, వ్యక్తిగత బహుమతులు, షీల్డ్స్ అందించడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి,మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డి,సెక్రటరీ హీరాలాల్ కామారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## దీపావళిని సురక్షితంగా జరుపుకుందాం

### - కరీంనగర్ సీపీ గౌష్ ఆలం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపిఎస్ మార్గదర్శకత్వంలో దీపావళి పండుగను సురక్షితంగా, ప్రమాద రహితంగా జరుపుకోవాలని ప్రజలకు సూచనలు జారీ చేశారు. బాణసంచా లైసెన్సు కలిగిన విక్రేతల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మాత్రమే పేల్చాలని, పిల్లలు పెద్దల పర్యవేక్షణలో ఉండాలని సూచించారు. అలాగే 'గ్రీన్ క్రాకర్లు' వాడాలని, నిశ్శబ్ద మండలాల్లో బాణసంచా పేల్చరాదని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో 100, 101, లేదా 112 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.సురక్షితమైన, ఆనందదాయకమైన దీపావళి జరుపుకోవాలని సీపీ గౌష్ ఆలం పౌరులను కోరారు.




## పొందుర్తి చెక్ పోస్టుపై ఏసీబీ అధికారుల దాడులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

బిక్కనూర్ మండలం పోందుర్తి ఆర్టీఏ చెక్ పాయింట్ వద్ద ఏసీబీ అధికారులు అర్ధరాత్రి నుంచి దాడులు నిర్వహించారు. వాహనాల నుంచి ప్రైవేటు వ్యక్తులు అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. తనిఖీల్లో ప్రైవేటు వ్యక్తుల నుంచి లెక్కల్లో చూపని రూ. 51,300 నగదును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వసూళ్లకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విచారణ అనంతరం తదుపరి చట్టపర చర్యల కోసం పూర్తి నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులు సిబ్బంది డబ్బులు ,లంచాలు అడిగితే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని ఏసీబీ అధికారులు తెలిపారు. 9440446106 వాట్సప్ ,సోషల్ మీడియా , ఫేస్బుక్, ట్విట్టర్ల లో కూడా లంచాల కోసం డిమాండ్ చేస్తే ఫోన్ చేయాలన్నారు.లంచాలు ఇవ్వడం తీసుకోవడం నేరమన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ల కు వాట్సఅప్ నెంబర్ల కు లంచాలు అడిగిన వారి పై సమాచారం ఇవ్వాలని ఏసీబీ అధికారులు తెలిపారు.



## దీపావళి సందర్భంగా దీపాలతో అలంకరించిన దేవాలయాలు

**సూర్య కామారెడ్డి టౌన్:**



పట్టణంలోని ప్రముఖ శ్రీ సరస్వతి మహా క్షేత్రం మరియు హౌసింగ్ బోర్డ్ లోని సంకష్టహర గణపతి దేవాలయం ,శారదా మాత దేవాలయం, రామ మందిర్, ధర్మశాల ,శివాలయాలు హనుమాన్ దేవాలయాలు దీపాలతో ఆదివారం రోజున అలంకరింపబడ్డాయి.. నేటి దీపావళి సందర్భంగా భక్తులతో పూజలు అందుకొని ఉన్న దేవాలయాల్లో అన్ని సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలియచేయడం జరిగింది.

## పేకాట స్థావరాలపై దాడులు...

### - 8 మంది అరెస్ట్

**సూర్య బోధన్**

బోధన్ మండలం పరిధిలో పేకాట స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఆదివారం అందాపూర్ గ్రామ శివారులో రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి సారథ్యంలో పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించి నలుగురిని అరెస్ట్ చేసి రూ.6,180 నగదు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా చిన్నమావంది శివారులో మరో దాడిలో మరో నలుగురు పేకాటదారులను అదుపులోకి తీసుకొని రూ.5,000 నగదును సీజ్ చేశారు. పేకాట స్థావరాలపై సమాచారాన్ని అందుకున్న వెంటనే స్పందించిన పోలీసులు చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతున్నారు.

## అత్యవసర రక్తదానం చేసిన అన్వేష్

**సూర్య వేల్పూర్**



రామన్నపేట గ్రామానికి చెందిన ముత్తెమ్మ ఆర్మూర్ గౌతమి ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటుండగా ఆమెకు అత్యవసరంగా ఓ ప్లస్ రక్తం అవసరం ఉన్నందున ఇట్టి విషయం స్నేహాలయ స్వచ్ఛంద సేవ సంస్థ వారు పలువురికి తెలుపగా వేల్పూర్ గ్రామానికి చెందిన బంగారు అన్వేష్ విషయాన్ని తెలుసుకొని వెంటనే స్పందించి ఆమెకు రక్తదానం చేయడం జరిగింది. ముత్తెమ్మ కుటుంబీకులు అన్వేష్ కు స్నేహాలయ స్వచ్ఛంద సేవ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. స్నేహాలయ స్వచ్ఛంద సేవా సంస్థ స్థాపించి నేటికీ 266 యూనిట్ల రక్తదానం చేయడం జరిగిందని నందిపేట్ ప్రవీణ్ తెలిపారు.



## అనుమతి లేనిది అక్రమంగా ఇసుక సరఫరా చేస్తే చర్యలు

### - ఎస్సై దీపక్ కుమార్

**సూర్యలింగంపేట్**

అనుమతి లేనిది ఇసుక అక్రమంగా సరఫరా చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని లింగంపేట్ ఎస్సై దీపక్ కుమార్ పలువురు ట్రాక్టర్ యజమానులకు సూచించారు.ఆదివారం లింగంపేట్ పెద్దవాగులో గ్రామానికి చెందిన కుమ్మరి రాజులు ఎలాంటి అనుమతులు లేకుండా తన ట్రాక్టర్ లో అక్రమంగా ఇసుక సరఫరా చేస్తుండగా ఇసుకతో ఉన్న ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.తమ అవసరాలకైనా అనుమతి లేనిది ఇసుక తీసుక వెళ్లొద్దన్నారు. అనుమతులు తీసుకొని ఇసుక తీసుకువెళ్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**సూర్య వేల్పూర్**

మోతే గ్రామానికి చెందిన పలువురు అనారోగ్య రీత్యా చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఇట్టి చెక్కు లు మంజూరుకు చేసిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సునీల్ రెడ్డి రాష్ట్ర సీఎం కార్పొరేషన్ చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా విధేయులుగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భగవాన్ దాస్, సురేష్, రాజేందర్, రాజేశ్వర్, రవికాంత్ ,చౌదగంగాధర్ ,మదన్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

